ఎమ్మార్పీఎస్ నాయకుల సంబురాలు

కోహీర్: జహీరాబాద్‌లో సంబరాలను నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మాదిగ కులస్తుల రిజర్వేషన్‌పై సుప్రీం కోర్టు ఉపకులాల వర్గీకరణపై తీర్పు ఇవ్వడంపై జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. ఏ, బీ, సీ, డీ వర్గీకరణపై అందరికీ న్యాయం జరుగుతుందని హర్షం వ్యక్తం చేస్తూ మాదిగ, మాదిగ ఉపకులాల నాయకులు సంబురాలు జరుపుకున్నారు. అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు చోట్ల ర్యాలీలు నిర్వహించారు. 30 ఏండ్ల కల నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, ఆగస్టు 2

జిన్నారం: కాంగ్రెస్ నేతల సంబురాలు

గుమ్మడిదల: దోమడుగులో

'విద్యారంగంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు'

సంగారెడ్డి, ఆగస్టు 2: ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యారంగంపై చిత్తశుద్ధి లేదని, సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్ ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలని కోరారు. పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేశ్, అధ్యక్షుడు రాజేష్, నాయకులు వాణి, స్వప్న, శ్రీను, హరీశ్, ప్రశాంత్ తదితరులున్నారు.

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్

మిషన్ శక్తిపై అవగాహన

జిన్నారం, ఆగస్టు 2: జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో వంద రోజుల ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా నల్తూర్ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలల హక్కులు, షీ టీమ్, పోక్సో చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, ఆన్‌లైన్ భద్రత, లింగ సమానత్వం, లింగ వివక్షత, సఖి సర్వీసెస్, చైల్డ్ లైన్ సేవలు, సైబర్ నేరాలు, పిల్లల అక్రమ రవాణా, మాదక ద్రవ్యాల నివారణ, పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిన్నారం ఎస్ఐ నాగలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ కోమలి, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, జెండర్ స్పెషలిస్ట్ యాదగిరి, పంచాయతీ సెక్రటరి రానా కుమార్ పాల్గొన్నారు.

భెల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా రవీందర్

రామచంద్రాపురం, ఆగస్టు 2: భెల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా రవీందర్ బాధ్యతలు చేపట్టారు. నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న రవీందర్ బదిలీపై భెల్‌కు వచ్చారు. ఈ సందర్భంగా బోధన, బోధనేతర సిబ్బంది ప్రిన్సిపాల్‌ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంతో చదువుకోవాలని చెప్పారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకూడదని సూచించారు. కళాశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

రామచంద్రాపురం, ఆగస్టు 2: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ అన్నారు. శుక్రవారం డివిజన్‌లోని శ్రీనివాస్‌నగర్‌కాలనీలో పర్యటించారు. డ్రైనేజీ సమస్య ఉండడంతో వెంటనే జలమండలి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించి పరిష్కరించాలని ఆదేశించారు. ఇటీవల టీజీఐఐసీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన నిర్మాలాజగ్గారెడ్డిని, టీజీఎంబీసీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జేరిపేటి జైపాల్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

గంజాయి సాగు చేస్తే చర్యలు

మనూరు, ఆగస్టు 2: పంట పొలాల్లో అక్రమంగా గంజాయి సాగు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని నారాయణఖేడ్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాయికోడ్, రాణాపూర్ తండా, తుమ్నూర్, బోరంచతో పాటు పలు గ్రామాల శివారుల్లో సిబ్బందితో కలిసి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమంగా గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి సాగు చేస్తే ఆ భూమిని ప్రభుత్వం ఆదీనంలోకి తీసుకుంటుందని, సంక్షేమ పథకాలు నిలిపి వేస్తామన్నారు. గంజాయి సాగు చేస్తున్నట్లు గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మనూరు ఏఎస్సై గోవింద్ నాయక్, సిబ్బంది బాబు పాల్గొన్నారు.

రాణాపూర్ గ్రామ శివారులో పంట పొలాలను పరిశీలిస్తున్న సీఐ

జిన్నారం: పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు

నారాయణఖేడ్: పోలీస్‌స్టేషన్‌లో అరెస్టయిన మాజీ సర్పంచ్‌లు

అక్రమ అరెస్టులతో పోరాటం ఆగదు

- తాజా మాజీ సర్పంచ్‌లు
- పెండింగ్ బిల్లులపై అసెంబ్లీ ముట్టడికి పిలుపు
- ఎక్కడికక్కడ ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు

గ్రామ పంచాయతీలకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలనే డిమాండ్‌తో తాజా మాజీ సర్పంచ్‌ల ఫోరం అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో జిల్లా పరిధిలోని గ్రామాల మాజీ సర్పంచ్‌లను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్లకు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై వదిలిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో తమ సొంత నిధులు వెచ్చించి పనులు చేయించామని, కానీ ప్రభుత్వం తమకు బిల్లులు చెల్లించడం లేదని వాపోయారు. కొన్ని నెలలుగా గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో ఎక్కడ చూసినా సమస్యలు తాండవం చేస్తున్నాయని ఆరోపించారు. కొన్ని గ్రామాల్లో కార్యదర్శులు వారి జీతాలతో పనులు చేయించే దుస్థితి ఏర్పడిందన్నారు. ఇవ్వన్నీ ప్రశ్నించేందుకు అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా ఇలా అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, ఆగస్టు 2

కోహీర్: మాజీ సర్పంచులను ముందస్తు అరెస్ట చేసిన కోహీర్ పోలీసులు

అందోల్: జోగిపేట పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచ్‌లు

రాయికోడ్: రాయికోడ్ పోలీస్ స్టేషన్‌లో మాజీ సర్పంచ్‌లు

వట్‌పల్లి: మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేసిన పోలీసులు

జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరించాలి

కోహీర్, ఆగస్టు2: ఎస్సీ వర్గీకరణ కచ్చితంగా అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం సంతోషకరమని మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సీఎంకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎంకు వినతిపత్రం అందజేశారు. జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరించి ఎస్సీ రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు. గ్రూప్-1, గ్రూప్-2 నియామకాలను నిలిపివేసి జనాభా నిష్పత్తి ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని విన్నవించారు. ఆయన వెంట సతీశ్ మాదిగ, వెంకటేశ్, వరప్రసాద్ ఉన్నారు.

సీఎంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్

ధరణిలోని లోటుపాట్లను సవరించాలి

నారాయణఖేడ్, ఆగస్టు 2: ధరణిలోని లోటుపాట్లను సవరించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి శుక్రవారం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ధరణి వల్ల జరిగిన ఇబ్బందులను అసెంబ్లీలో ప్రస్తావిస్తూ 16వ నంబర్ కాస్తుదారు కాలం తొలిగించడంతో అనేక సమస్యలు తలెత్తాయన్నారు. ప్రభుత్వం చేపట్టిన భూసేకరణలో భాగంగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములకు సంబంధించిన వివరాలు రికార్డుల్లో ఇప్పటికి పట్టాదార్ల పేరిటే ఉన్నాయన్నారు. గతంలో ప్రభుత్వం పట్టాదార్ల నుంచి భూములను కొనుగోలు చేసి పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించగా ధరణి కారణంగా లబ్ధిదారులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి

చట్టాలపై అవగాహన

జిన్నారం, ఆగస్టు 2: మహిళలు, యువతులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని మండల ప్రత్యేకాధికారి సోమేశ్వర్ రావ్ పేర్కొన్నారు. శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జిన్నారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మిషన్ శక్తి వంద రోజుల ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలు, పిల్లల రక్షణకు ప్రత్యేక రక్షణ చట్టలు, హెల్ప్ లైన్లు ఉన్నాయన్నారు. వాటిని ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త యాదగిరి మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన, మహిళా చట్టాలు, సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల నివారణకు తీసుకునే చర్యలు, అక్రమ రవాణా, గృహ హింస, వరకట్న నిషేధ చట్టం, హెల్ప్ లైన్ నంబర్ల గురించి వివరించారు. వైద్యాధికారి కోమలి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, వర్షాకాలంలో డెంగీ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సూపరింటెండెంట్ రఘు, ఏపీఓ రామ్మోహన్, పంచాయతీ సెక్రటరీలు, పాల్గొన్నారు.

చట్టాలపై పోస్టర్ అవిష్కరిస్తున్న ప్రత్యేకాధికారి సోమేశ్వర్ రావ్

'ఊట్ల గ్రామ కార్యదర్శిని తొలిగించండి'

జిన్నారం, ఆగస్టు 2: ఊట్ల గ్రామ పంచాయతీ ఆదాయానికి పంచాయతీ కార్యదర్శి ప్రవీణ గండి కొడుతున్నదని గ్రామస్తులు ఆరోపించారు. ఈ మేరకు మండల స్పెషల్ ఆఫీసర్ సోమేశ్వర్‌కు వినతిపత్రం ఇచ్చారు. గ్రామంలోని సర్వే నంబర్ 527, 616లో అక్రమ ప్రహరీ, వెంచర్ పనులు జరుగుతున్నాయని, సంతృప్తి వాటర్ ప్లాంట్‌లో అక్రమ షెడ్లు నిర్మిస్తున్నారని ఆరోపించారు. వీటిపై ఫిర్యాదు చేసినా కార్యదర్శి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. అక్రమాలకు మద్దతు ఇస్తున్న కార్యదర్శిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకరబోయిన మహేశ్, బొగురు సత్యనారాయణ, పూజారి శ్రీను, గంట వెంకటేశ్, బొగురు మల్లేశ్, బ్యాగరి వెంకటేశ్, మీసాల బాలకృష్ణ, కొత్తగూడెం మల్లేశ్ పాల్గొన్నారు.

గ్రామ కార్యదర్శిపై ప్రత్యేకాధికారికి ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

సమస్యల పరిష్కారానికి కాలనీబాట

బొల్లారం, ఆగస్టు 2: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మంగతాయారు శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో పారిశుధ్య సిబ్బంది చేపడుతున్న పనులను పర్యవేక్షించారు. బీసీ కాలనీలో రోడ్లపై నిలిచిన వర్షపు నీటిలో దోమలు వృద్ధి చెందకుండా పారిశుధ్య కార్మికులతో ఎంఎల్ఓ ఆయిల్ వేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

బీసీ కాలనీలో దోమల నివారణకు ఎంఎల్ఓ ఆయిల్ వేస్తున్న కార్మికులు

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

న్యాల్‌కల్, ఆగస్టు 2: కొత్తగా పట్టాపాసు పుస్తకాలు పొందిన రైతులు ఈ నెల 5వ తేదీలోగా రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖాధికారి లావణ్య సూచించారు. శుక్రవారం మండలంలోని మండల కేంద్రమైన న్యాల్‌కల్ వ్యవసాయ శాఖ కార్యాలయంతోపాటు హద్నూర్, ముంగి, రేజింతల్, చాల్కి తదితర గ్రామాల్లోని రైతు వైదికలో అర్హులైన రైతుల నుంచి రైతు బీమా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దరఖాస్తు ఫారంతోపాటు అధార్‌కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, నామినీ అధార్‌కార్డు జిరాక్స్ పత్రాలను ఆయా రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని మండలంలోని అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈవోలు సాయిలు, షరీఫ్, హీనాబాయి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన ఉండాలి

రాయికోడ్, ఆగస్టు 2: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన ఉండాలని మండల ప్రత్యేక అధికారి జగదీశ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సీరూర్, అల్లాపూర్, రాయికోడ్ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. సమావేశంలో ఎంపీడీవో ఎంఎం షరీఫ్, ఎంపీవో అంజలిదేవి, పంచాయతీ కార్యదర్శి సంగమేశ్వర్, మాజీ సర్పంచ్ పి.కేదారినాథ్ పాటిల్ ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కంగ్టి, ఆగస్టు 2: ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేకాధికారి నూతన్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని దెగుల్‌వాడీ, చాప్టా(కె), బాన్సువాడ గ్రామాల్లో వీధుల్లో పర్యటించి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షకాలం కావడంతో అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. ఎంపీడీవో సత్తయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ఆరా

నారాయణఖేడ్, ఆగస్టు 2: నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, నీటి సరఫరా నిర్వహణ తీరును శుక్రవారం స్థానిక మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్‌షెట్కార్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ పరిశీలించారు. పలు వార్డుల్లో పర్యటించి ప్రజలను నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్యం, నీటి సరఫరా విషయంలో ఏవైనా ఇబ్బందులుంటే తమ దృష్టికి తీసుకురవాలని కోరారు. కౌన్సిలర్ వివేకానంద్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

పారిశుధ్యంతో వ్యాధులు దూరం

న్యాల్‌కల్, ఆగస్టు 2: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి సురేశ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో సోకే సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మురికికాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, పైప్ లైన్ లీకేజీలుంటే వెంటనే మరమ్మత్తులు చేయించాలన్నారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లా రిజిస్ట్రార్‌గా సుబ్బలక్ష్మి

కంది, ఆగస్టు 2: ఉమ్మడి మెదక్ జిల్లా రిజిస్ట్రార్‌గా వల్లి సుబ్బలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి విధుల్లో చేరారు. బదిలీల్లో భాగంగా హైదరాబాద్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ఉమ్మడి మెదక్ జిల్లా రిజిస్ట్రార్‌గా వచ్చారు. ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్‌గా పని చేసిన ఎం.రవీందర్‌రావు హైదరాబాద్ సౌత్‌కు బదిలీ అయ్యారు.

కంబాలపల్లికి పోస్టాఫీసు మంజూరు

సదాశివపేట, ఆగస్టు 2: మండల పరిధిలోని కంబాలపల్లి గ్రామానికి పోస్టాఫీసు మంజూరైనట్లు తాజా మాజీ సర్పంచ్ పెద్ద గొల్ల శ్రీహరి తెలిపారు. గత జనవరి 29వ తేదీన గ్రామంలో పోస్టాఫీసు ఏర్పాటు చేయాలని సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్‌కు వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. దీంతో కేంద్ర ప్రభుత్వ తపాలాశాఖ కంబాలపల్లికి పోస్టాఫీసు మంజూరు చేసిందని పేర్కొన్నారు. పోస్టాఫీసు మంజూరుపై హర్షం వ్యక్తం చేస్తూ సహకరించిన గ్రామస్తులు, పంచాయతీ సెక్రెటరీ బస్వరాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

అండర్ డ్రైనేజీ నిర్మించాలి

కోహీర్, ఆగస్టు 2: ప్రజలకు ఇబ్బందులు లేకుండా అండర్ డ్రైనేజీ, మురుగు కాల్వలను నిర్మించాలని సీపీఎం ఏరియా కమిటీ సభ్యుడు మహిపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని ఐడీఎస్ఎంటీ, హౌసింగ్ బోర్డు కాలనీల్లో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు సీపీఎం ఆధ్వర్యంలో బస్తీబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో సీసీ రోడ్లను నిర్మించడంతోపాటు మెరుగైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రామచంద్రాపురం, ఆగస్టు 2: ఆర్సీపురం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మెయింటనెన్స్, చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సంజీవ్‌కుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఆర్సీపురం సబ్‌స్టేషన్ పరిధిలోని ఆర్ఆర్‌నగర్, స్నేహ అపార్ట్‌మెంట్ ఏరియాలో 11.30 నుంచి 12గంటల వరకు, ఇండస్ట్రియల్ ఏరియాలో 12.30నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు, మయూరి నగర్, సాయి నగర్, కాకతీయనగర్‌లో 12గంటల నుంచి 12.30వరకు, ఎల్ఐజీ, హెచ్ఐజీ, బీడీఎల్ కాలనీలో 12.30గంటల నుంచి 1గంటల వరకు విద్యుత్ ఉండదని పేర్కొన్నారు.

ముర్రుపాలు బిడ్డకు శ్రేష్ఠం

కంగ్టి, అగస్టు 2: ముర్రుపాలు బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రశాంతి అన్నారు. శుక్రవారం కంగ్టి మండలంలోని దెగుల్‌వాడీలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన గంటలోపు బిడ్డకు తప్పనిసరిగా ముర్రుపాలను తాపించాలని సూచించారు. తల్లిపాలను ఆరునెలల వరకు ఇవ్వాలని, ఆపై అన్నప్రాశన చేయించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఇంటింటికీ వెళ్లి తల్లి పాల విశిష్టతను వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్ఎల్‌పీ విశాల, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, ఇందుబాయి తదితరులు పాల్గొన్నారు.

పలుగుపోచమ్మ ఆలయ ఈవోగా దేవనాదం

హత్నూర, ఆగస్టు 2: హత్నూర మండలం శేర్ఖాన్‌పల్లి పలుగుపోచమ్మ ఆలయ నూతన ఈవోగా దేవనాదం బదిలీపై వచ్చారు. దోమలగూడ హనుమాన్ దేవాలయ ఈవోగా పనిసిన దేవనాదం శుక్రవారం బాధ్యతలు స్వీకరించచారు. సిబ్బంది శాలువాతో సన్మానించారు.

నేరడిగుంటలో చోరీ

అందోల్, ఆగస్టు 2: మండల పరిధిలోని నేరడిగుంట గ్రామంలో గురువారం రాత్రి చోరీ జరిగింది. రూ.20 వేల నగదు, ఇతర వస్తువులు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. గ్రామానికి చెందిన అనసూజ ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించిన దుండగులు బీరువాలో నుంచి నగదు, వస్తువులు ఎత్తుకెళ్లారు. పక్కనే ఉన్న మరో ఇంట్లో చోరీకి పాల్పడుతుండగా గ్రామస్తులు పట్టుకున్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

మాదక ద్రవ్యాలను నిర్మూలించాలి

డ్రగ్స్ నిర్మూలనపై పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐ మహేశ్‌గౌడ్

సదాశివపేట, ఆగస్టు 2: డ్రగ్స్, గంజాయి మహమ్మారిని నిర్మూలిద్దామని సీఐ మహేశ్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ నుంచి యువతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ శనివారం భవిత జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహిస్తుమన్నాని, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్, నాయకులు, మహేశ్, గని, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

బాలికలు ఉన్నత శిఖరాలకు చేరాలి

కోహీర్, ఆగస్టు 2: విద్యార్థినులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రిన్సిపాల్ సురేఖ ఆకాంక్షించారు. శుక్రవారం బదిలీపై వెళ్తున్న హోతి(కే) గ్రామంలోని గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ విజయ తొమ్మిదేండ్లు విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా బాలికలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. అనంతరం డాక్టర్ విజయను పూలమాలలు, వాలువాలతో ఘనంగా సన్మానించారు.

ప్రిన్సిపాల్ విజయను సన్మానిస్తున్న దృశ్యం

తల్లిదండ్రుల తర్వాత గురువులదే స్థానం

సంగారెడ్డి, ఆగస్టు 2: సమాజంలో తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే గురువులదే స్థానమని బీఆర్ఎస్ నాయకుడు చింత సాయినాథ్ అన్నారు. శుక్రవారం పెద్దచెల్మెడలోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పట్నం పురేందర్ పదవీ విరమణ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విజయేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీహరి, పీఆర్టీయూ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పురేందర్ దంపతులను సన్మానిస్తున్న చింత సాయినాథ్

రాయసముద్రం చెరువు కట్టపై జంతువుల కళేబరాలు

రాయసముద్రం చెరువు కట్టపై కళేబరాలు

రామచంద్రాపురం, ఆగస్టు 2: ఆర్సీపురం డివిజన్‌లోని రాయసముద్రం చెరువు కట్టపై జంతువుల కళేబరాలను పారబోస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. చెరువు కట్టపై జంతువుల కళేబరాలు, చెత్తాచెదారం వేస్తూ అపరిశుభ్రంగా మారుస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయమై బల్దియా అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువు ప్రాంతాన్ని కలుషితం చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజలకు సైతం చెరువు కట్టపై వ్యర్థాలు పారవేయద్దని అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT : ZAHEERABAD
O.S.NO. 557 OF 2022

Between:
Bank of Baroda, Branch: Zaheerabad,
Rep. by its in Branch Manager ...Plaintiff
And
Sri Sanjeev Kumar ...Defendant
To
Sri Sanjeev Kumar, S/o. Anneppa, Age: 34 years, Occ: Agriculture. Now R/o. 19, Imambad, Astoor, Bidar District, Karnataka State-585 403, Cell No. 9739395175.

Where as Plaintiff Bank filled the above suit against you for recovery of amount. The same stands posted on 21-08-2024 for your appearance. You are here by required to appear on that day at 10.30 a.m. either in person or through Pleader, failing which the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)
VILAS SHASTRY, Advocate Zaheerabad.